## —మందులు - మాకులు—

మంచి దృష్టికి.

పున్నమ నెల జాడు, పూయు పెద్దాలకాల
పంటి పగిగ రోము, పాలు ద్రాగు
చీరి పొన్నగంటి, సేవింపు మెప్పడు
శాంతరాసి తినకు, వెదరు చూపు.
(శ్రీఓంగోలు వెంకటరంగయ్యపంతుల వారి ముఖతఃవిన్నచాటువు)

పసిరికలకు

టంగుటూరులో ఒకరు, ఆదివారంనాడు కొత్త కుండలో సజ్జలుకొట్టివేసి నీళ్లుపోసి యెండలో సూర్యునియెదుట వుంచి రోగిని కూర్చోబెట్టి ఆనీళ్లు చూస్తుండమని మంత్రిస్తాడు. ఆనీళ్లు పచ్చగా మారి రోగియొక్క పసిరికలు పోతవి.

*

నెల్లూరు కాపువీధి ప్రస్తుత వాస్తవ్యుడు ఫలసరుకుల దుకాణదారు మానెగమళ్ల సుబ్బరామయ్యగారు రోగిని నిలబెట్టి మాదులు మంత్రించి ఒక గ్లాసులోని నీళ్లలో వేస్తారు. రెండుమూడు రోజులు మంత్రించేటప్పటికి ఆమాదులు వేసిన నీళ్లు పచ్చగామారిపోయి పసిరికలు నెమ్మదిస్తవి.

—

### వేగూరు సమ్మెనాయకుడు బాలసుబ్రహ్మణ్యంగారికి శిక్ష

వేగూరు సమ్మెనాయకుడైన యం. బాలసుబ్రహ్మణ్యంగారిని డిఫెన్సుఆక్టుప్రకారం కావలి సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు కోవూరుమకాంలో 6 మాసములు కఠినశిక్ష విధించిరి.

—

## రంగుజాతులమీద తెల్లవారి దౌష్ట్యం

దక్షిణాఫ్రికాలో రొడేషియా అనే రాష్ట్రం వుంది. అది బ్రిటిషు ఆధిపత్యం క్రిందవుంది. అచట 55 వేలు శ్వేతజాతీయులు, 1 లక్ష రంగుజాతులు (నేటివులు) ఉన్నారు. ఈదేశం 960 లక్షల ఎకరములు. 490 లక్షల యకరములు తెల్లవారికిని, 230 లక్షలు రంగుజాతులవారికిని పంచి పెంచారు. సారవంతమైన ప్రదేశము తెల్లవారికి, పోరంబోకులు నేటివులవి. శ్వేతఖండమనీ, రంగుఖండమనీ విభజిస్తూ, 1942ఆఖరులో శ్వేతఖండంలో రంగువారికేలాటి స్థిరాస్థీ ఉండరాదని శాసించారు. ఈశాసనాన్ని రంగుజాతులు యెదిరించారు. తెల్లవారు పట్టుపట్టారు. బ్రిటిషు మంత్రాంగంవారు బహిరంగంగా పార్లమెంటులోకి తెచ్చి చర్చించకుండానే, శాసనం చేయించారు.

అయిందిపోయింది అనుకుందామూ అంటే, ఈ శ్వేతఖండంలో రంగుజాతులవారు 137000ఉన్నారు. వీరికి శాశ్వతమైన స్థిరాస్థికి అర్హతలేదు. ఆస్థి వుంచుకోవడానికి నోచుకోని వారచట ఉండడం అవమానకరమని విడబడిపొమ్మంటే వెళ్లకూడదంటారు. రహస్యమేమంటే యీ 137 వేలు రంగువారువిడిచివెళ్లివేస్తే, తెల్లవారికిపనులు చేసిపెట్టేవారులేక, వారివిధానంనిలువకకూలిపోతుంది. రంగుజాతులు శ్వేతఖండంలో వుండి, ఊడిగం చెయ్యాలి గాని, ఆస్తికి అర్హతలేదంటారు. అది నివేశకార్యదర్శిగారూ, యీఅన్యాయం ఎక్కడైనా ఉంటుందా అంటే, జరిగింది, జరిగిపోయింది. గత బలనేరుబంధనం కూడదంటాడు.

—

## మునుసూరువారిపాఠశాలసభ

5.4.42 తేది సాయంత్రం 5.30 గంటలకు కి. వి. దళిత ఉద్యోగాంశాక ఒడిలోని సత్యాగ్రహాల్లో జైలునుంచి మాదినవచ్చిన మునుసూరు నుంచి రామిరెడ్డిగారి, గానుమైన నెల్లూరుతాలూకా మునుసూరువారి పాఠశాలలో విస్తృతకంటి రాఘవయ్యగారి అధ్యక్షతక్రింద సభజరిగింది. చుట్టుప్రక్కలనుండి అనేకమంది రైతాంగం వచ్చింది. సభలో గోపాలురెడ్డిగారు, ఓరుగంటి వెంకటసుబ్బయ్య పంతులు, గండవరపు హనుమారెడ్డి, కోరాబత్తిన చిన్నయ్య, శీలం సుబ్బరామావధానులుగారలు తెలుగులో కాంగ్రెసు ఆదర్శాలు ప్రస్తుత పరిస్థితులు, ప్రజారక్షణ సంఘాల ఆవశ్యకత మున్నగు విషయాలనుగూర్చి మాట్లాడిరి.

సుందరరామిరెడ్డిగారు చేసినఏర్పాట్లు కమ్మగా, తియ్యగా, ఆహ్లాదకరంగా ఉండినవి.

వగరువిపూడి గ్రా. మకాపురస్థుడు గోపిశాసనం తీర్చి దిద్దడంకంటే గ్రామానికి రోడ్డురావాలని పూచికపుల్లంత కృషిచేయడానికి సాగనని జేపాటి రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ తాము పంటకాపులు అయివున్నట్టయితే ఈవరికొప్పకో తమగ్రామానికి రోడ్డు తీసుకొంటట అది పూడిపదే బని, భుక్కంజాలక తాము దేవాలూరు జైనందున రోడ్డు రాకుండా వెనక్కు తిరిగిపోయిందని యేమేమో నిష్ఠురోక్తులు, నర్మోక్తులు, పరిహాసపు మాటలు మాట్లాడిరి. రెడ్డిగారూ! అధమం రాగిచెట్టుకైనా ప్రదక్షిణం చేసి యెరుగని తమరు గర్భంరాలేదని పాత్రికపుష్పకముకంటే ఏమిలాభం? ఎంతోకృషిచెయ్యాలె

## కందుకూరు విషయాలు

6 తేది తాలూకా కమిటీఎన్నికలు జరిగాయి. రావి అధ్యక్షులు ప్రెసిడెంటు, గుర్రం వెంకయ్య సెక్రటరీ, ముండ్లమూడి రామయ్య సంయుక్తకార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

*

11 తేది 2 గంటకు తా॥ కాం॥ కార్యవర్గసభ జరుగును అధ్యక్షతక్రింద జరుగును.

*

టవున్ కాంగ్రెసు ఎన్నికలుకూడా 11 తేది జరుగును.

*

6 తేది జాతీయవారం ప్రారంభోత్సవం చక్కగా జరిగెను.

*

4 తేది ప్రాథమిక విద్యామహాసభ గుర్రం సుబ్బరామయ్యగారి అధ్యక్షతన జరిగింది. 150 మంది ఉపాధ్యాయులు వచ్చారు. పెనుమత్సా వారు గారుకూడ వచ్చారు. షణ్ముగంగారి పంచవాటు పారితోషికము సందడిగా, ఆనందంగా ఉండినది.

—శేషగిరి, —వెంకయ్య.

ఎంతమందితోనో పక్షిపట్టాలె, దీక్షాబద్ధచెయ్యాలె, పద్దులు చెయ్యాలె, మంచిపక్షాలలో నాయకులంతా గొంతుకలో నీళ్లలో ప్రార్థనకై తీసుకపోవాలె, ప్రతిదినం పోగస్తోలు చెయ్యాలి. అప్పుడుగాని మేఘుదేముడు మీరోడ్డుమీదకు రాడే, పూరికే నిష్ఠురోక్తులు పలికితే ఏమిలాభం? దేవాలూరు లని కేకాకేకారంటావు. అట్లయితే హెంపటీడు చంగయ్య పిసినారి నేటి అట్లుండగా, దేవాలూర అన్నదేవుల రామచంద్రారెడ్డిగారి అల్లుడికెట్లా పప్మెనెంటు అయిందో కొంచెం చెప్పు! ఇప్పుడైనా, వృత్తమాటలకంటే కొంచెం కృషి చేయండయ్యా, మహానుభావులారా!

—మావిలేకరి.

—


# నెల్లూరు శ్రీ వినాయకసినిమాలో 19-4-42 మొదలు



ప్రతిభాఫిక్చర్సువారి

# పార్వతీ కళ్యాణం

అత్యంత రమణీయముగా
చిత్రింపబడిన తెలుగుటాకీ.



తారాగణం:— జి. రాధాకృష్ణయ్య - జి. శేషాచలం - పారుపల్లి సత్యనారాయణ - పారుపల్లి సుబ్బారావు - కె. శ్రీనివాసరావు - గాదేపల్లి రామయ్య - ఆర్. నటేశయ్య - ఇ. సుందరరామయ్య - కోలందవేలు — శాంతకుమారి - జయ - విజయ - సుగుణ - వెంకటగిరి - సరోజ (చిన్నపార్వతి.)

కవి: కవికోకిల డి. రామిరెడ్డి.

డైరెక్టర్: జి. బలరామయ్య

ఆర్టు: టి. వి. యస్. శర్మ.

Sole Distributors: **Famous Talkies, Nellore.**


Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore